# మంత్రికోపనిషత్

తెలుగు సేత:

**నారాయణ**

శ్రీ సీతారామ సేవా సదన్

తమ్మచెరువు కట్ట, మంథని – **505184.**

జిల్లా:పెద్దపల్లి, తెలంగాణ. **Ph: 8096024731.**

# మంత్రికోపనిషత్

తెలుగు సేత:

## నారాయణ

శ్రీ సీతారామ సేవా సదన్

తమ్మచెరువు కట్ట, మంథని – **505184.**

జిల్లా:పెద్దపల్లి, తెలంగాణ. **Ph: 8096024731.**

# మంత్రికోపనిషత్

తెలుగు సేత: నారాయణ

మొదటి ముద్రణ: జులై – 2025

అమూల్యము

డి.టి.పి. కొల్లారపు సాయికృష్ణ



ప్రచురణ:

శ్రీ సీతారామ సేవా సదన్

H.No: 9-9/A, తమ్మచెరువు కట్ట, మంథని – 505184.

జిల్లా: పెద్దపల్లి, తెలంగాణ. Ph: 8096024731.

E-mail: srssadan@gmail.com

ముద్రణ:

సత్యనారాయణ ప్రింటర్స్, H.NO: 4-6-143/144,

తిలక్ రోడ్, కరీంనగర్ – 505001. తెలంగాణ.

ఓం

# మంత్రికోపనిషత్

## (చూలికోపనిషత్)

స్వావిద్యాద్వయతత్కార్యాపహ్నవజ్ఞానభాసురం .
మంత్రికోపనిషద్వేద్యం రామచంద్రమహం భజే ..

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే .
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ..
ఓం శాంతిః శాంతిః శాంతిః ..

ఓం పూర్ణమదియు పూర్ణమిదియు కూడ
పూర్ణమున పూర్ణ ముదయించుచుండు
పూర్ణమున పూర్ణమాదాయమైన,
పూర్ణమే అవశిష్యము అగుచునుండు.
ఓం శాంతిః శాంతిః శాంతిః

(పరమాత్మస్వరూపం)

1. ఓం అష్టపాదం శుచిం హంసం త్రిసూత్రమణుమవ్యయం.
త్రివర్త్మానం తేజసోఽహం సర్వతఃపశ్యన్ న పశ్యతి .. 1..
(ద్వివర్త్మానం తేజసైద్ధం)

1. ఓం ఎనిమిది పాదముల శుచిని హంసను
మూడు సూత్రములది అణువు అవ్యయమును
మూడు వర్త్మనమూల తేజస్సు నేను
అంతట కనిపించి కనిపించకుండు.
ఆత్మ, బ్రహ్మము, సోకహం.
విశ్వ, తైజస, ప్రాజ్ఞ, విరాట్, హిరణ్యగర్భ,
అంతర్యామి, కూటస్థ, పరమాత్మలను
ఎనిమిది పాదములు కలిగినది, శుద్ధమైన
హంసను (ఆత్మను) (స, అ, హం), మూడు సూత్రములు
కలిగినది (అ, ఉ, మ) మూడు వర్త్మనములు
(సాత్విక, రాజసిక, తామసిక) కలది అయిన
తేజస్సును నేను (సోకహం).
అంతటను కనిపించి కనిపించకనెవుండును
మూడు సూత్రములు – స, అ, హం
మూడు వర్త్మనములు - సత్వ రజస తమములు.

(పరమాత్మదర్శనోపాయః)

2. భూతసంమోహనే కాలే భిన్నే తమసి వైఖరే.
అంతః పశ్యంతి సత్త్వస్థా నిర్గుణం గుణగహ్వరే .. 2..

(మాయావశగతస్య అజ్ఞస్య సంసార)

3. అశక్యః సోఽన్యథా ద్రష్టుం ధ్యాయమానః కుమారకైః .
వికారజననీమజ్ఞామష్టరూపామజాం ధ్రువాం .. 3..

4. ధ్యాయతేఽధ్యాసితా తేన తన్యతే ప్రేర్యతే పునః.
సూయతే పురుషార్థం చ తేనైవాధిష్ఠితం జగత్ .. 4..

5. గౌరనాద్యంతవతీ సా జనిత్రీ భూతభావినీ.
సితాసితా చ రక్తా చ సర్వకామదుధా విభోః .. 5..

(జీవేశయోః లక్షణం)

6. పిబంత్యేనామవిషయామవిజ్ఞాతాం కుమారకాః.
ఏకస్తు పిబతే దేవః స్వచ్ఛందోఽత్ర వశానుగః .. 6..

7. ధ్యానక్రియాభ్యాం భగవాన్భుంక్తేఽసౌ ప్రసహద్విభుః.
సర్వసాధారణీం దోగ్ధ్రీం పీయమానాం తు యజ్వభిః .. 7..

8. పశ్యంత్యస్యాం మహాత్మానః సువర్ణం పిప్పలాశనం.
ఉదాసీనం ధ్రువం హంసం స్నాతకాధ్వర్యవో జగుః .. 8..

పరమాత్మ దర్శన ఉపాయము

2. భూతముల సంమోహన కాలములందు
తమస్సు భిన్నమైన వైఖరిలో
లోన దర్శించును సత్వస్థుడు,
నిర్గుణమున గుణముల గుహలోన.

3. అశక్యము దానిని వేరుగ దర్శించ,
ధ్యానరూప కుమారుల చేత.
వికారమున జననిని అజ్ఞను
అష్ట రూపము, అజను, ధృవమును అయిన దాని

4. ధ్యానించబడును ధ్యాత వలన
పూరింపబడుచున్నది ప్రేరించబడుచున్నది
పురుషార్ధమును కల్గించుచున్నది
దానివలననె జగత్తు అధిష్ఠించబడుచున్నది

5. గౌరవమైనది, ఆద్యంతములు
కల్గినది, పుట్టించునది, (త్రిగుణశక్తి)
భూతములను భావింపచేయునది,
తెల్లనిది, నల్లనిది, ఎర్రనిది (త్రివర్ణనములు)
విభువు, కోరికలనిచ్చునది

6. కుమారులు విషయ శూన్యమై
అవిజ్ఞాతమైన దీనిని సేవించుచున్నారు
దేవుడొక్కడే తన వశమున వున్నవాడై
స్వేచ్ఛగా దీనిననుభవించుచున్నాడు

7. ధ్యాన క్రియలను భగవంతుడు
అనుభవించు ప్రహసించి విభువు
సర్వ సాధారణమైన కోరికలనిచ్చునట్టి
యజ్వలచె అనుభవించబడువానిని

8. చూచుచున్నారు మహాత్ములు (జీవాత్మ)
దీనియందు పిప్పలము తిను సుపర్ణమును
ఉదాసీనమైన ధృవమైన హంసను (ఆత్మను)
స్నాతకులైన అధ్వర్యులు తెలియుదురు

9. శంసంతమనుశంసంతి బహ్వృచాః శాస్త్రకోవిదాః.
రథంతరం బృహత్సామ సప్తవైధైస్తు గీయతే .. 9..

9. మెచ్చుకొందరు, ప్రశంసింతురు
బహ్వృచా శాస్త్ర కోవిదులు
రధంతర బృహత్సామము
సప్త స్తోతలచే గానము చేయబడును

10. మంత్రోపనిషదం బ్రహ్మ పదక్రమసమన్వితం.
పఠంతి భార్గవా హ్యేతే హ్యథర్వాణో భృగూత్తమాః .. 10..

10. భార్గవులు, అధర్వనులు, భృగూత్తములు
పద క్రమములతో కూడినట్టి మంత్రములచే
ఉపనిషత్తులను, వేదములను
పఠింతురు, గానము చేయుదురు
ఈ హంస - ఆత్మను గురించి

(పరమాత్మన్ ఏవ కాలాదిబహురూపత్వం)

11. సబ్రహ్మచారివృత్తిశ్చ స్తంభోఽథ ఫలితస్తథా.
అనడ్వాన్రోహితోచ్ఛిష్టః పశ్యంతో బహువిస్తరం .. 11..

11. బ్రహ్మచారితో సమమైన వృత్తి కలది
స్థంభమైన మరియు ఎర్రనైన,
ఉచ్ఛిష్టమైన వృషభము,
బహు విస్తారముగా ఫలించినది.

12. కాలః ప్రాణశ్చ భగవాన్మృత్యుః శర్వో మహేశ్వరః.
ఉగ్రో భవశ్చ రుద్రశ్చ ససురః సాసురస్తథా .. 12..

12. కాలము, ప్రాణము, భగవంతుడు
మన్యు, శర్వుడు, మహేశ్వరుడు
ఉగ్రుడు, భవుడు, రుద్రుడు
సురులు అసురులతోపాటు

13. ప్రజాపతిర్విరాట్ చైవ పురుషః సలిలమేవ చ.
స్తూయతే మంత్రసంస్తుత్యైరథర్వవిదితైర్విభుః .. 13..

13. ప్రజాపతి, విరాట్టు కూడ
పురుషుడు సలిలము కూడ
అని స్తుతించబడును అధర్వ
మంత్రముల చేత తెలియబడును విభువు.

(పరమాత్మనో నానాదర్శనవికల్పితత్వం)

14. తం షడ్వింశక ఇత్యేతే సప్తవింశం తథాపరే.
పురుషం నిర్గుణం సాంఖ్యమథర్వశిరసో విదుః .. 14..

14. అతనిని ఇరువది ఆరు తత్త్వముల,
ఇరువది ఏడు తత్త్వముల కూడ
పురుషుడని, నిర్గుణుడని సాంఖ్యము
అధర్వశిరస్సుతోకూడి తెలుపుచుండు

15. చతుర్వింశతిసంఖ్యాతం వ్యక్తమవ్యక్తమేవ చ.
అద్వైతం ద్వైతమిత్యాహుస్త్రిధా తం పంచధా తథా .. 15..

15. ఇరువది నాలుగు సంఖ్యతోన
వ్యక్తమవ్యక్తమనియు గూడ
అద్వైతము ద్వైతమనుచు
మూడు తీర్ల, ఐదు తీర్ల గూడ

16. బ్రహ్మాద్యం స్థావరాంతం చ పశ్యంతి జ్ఞానచక్షుషః.
తమేకమేవ పశ్యంతి పరిశుభ్రం విభుం ద్విజాః .. 16..

16. బ్రహ్మము నుండి స్థంభము పర్యంతము
చూతురు అతనిని జ్ఞాన చక్షువులు,
అతనినొకనిని చూతురు
పరిశుభ్రుని, విభువుని ద్విజులు

(సర్వలయాశ్రయబ్రహ్మజ్ఞానేన బ్రహ్మభావాపత్తిః)

17. యస్మిన్సర్వమిదం ప్రోతం బ్రహ్మ స్థావరజంగమం.
తస్మిన్నేవ లయం యాంతి స్రవంత్యః సాగరే యథా .. 17..

17. దేని వలన ఇది అంతయు అల్లబడెను
బ్రహ్మ స్థావర జంగమములుయన్ని
దాని యందె లయముయ్యై వెళ్ళును
నదులు సాగరమునందు వోలె.

18. యస్మిన్భావాః ప్రలీయంతే లీనాశ్చావ్యక్తతాం యయుః.
పశ్యంతి వ్యక్తతాం భూయో జాయంతే బుద్బుదా ఇవ .. 18..

18. దేనియందు భావములు ప్రలీనమగును
లీనమై అవ్యక్తమునకు పోవును.
కనిపించును వ్యక్తత్వమున జనించి
కలుగును బుడగలను బోలి.

19. క్షేత్రజ్ఞాధిష్ఠితం చైవ కారణైర్విధ్యతే పునః.
ఏవం స భగవాందేవం పశ్యంత్యన్యే పునః పునః .. 19..

19. క్షేత్రజ్ఞాధిష్ఠితము గూడ
కారణమై ప్రసరిల్లు,
ఇట్లు ఆ భగవంతుడు దేవుడు
అగుపించును మరల మరల

20. బ్రహ్మ బ్రహ్మేత్యథాయాంతి యే విదుర్బ్రాహ్మణాస్తథా.
అత్రైవ తే లయం యాంతి లీనాశ్చావ్యక్తశాలినః ..

20. బ్రహ్మ! బ్రహ్మ! అనుచువెట్లు వెళ్ళును
ఎవరు విదుదైన బ్రాహ్మణుడట్లు
ఆత్మ యందె అతను లయము అగును
లీనమగుగాన అవ్యక్తశాలియగును.

ఇట్లు మంత్రికోపనిషత్తు

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే .
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ..
ఓం శాంతిః శాంతిః శాంతిః ..

ఓం పూర్ణమదియు పూర్ణమిదియు కూడ
పూర్ణమున పూర్ణ ముదయించుచుండు
పూర్ణమున పూర్ణమాదాయమైన
పూర్ణమే అవశిష్యము అగుచునుండు.
ఓం శాంతిః శాంతిః శాంతిః

ఇతి మంత్రికోపనిషత్సమాప్తా ..

ఇట్లు మంత్రికోపనిషత్తు సంపన్నము